Cambridge International A Level

**Cambridge International Examinations**
Cambridge International Advanced Level

**TELUGU** **9690/04**

Paper 4 Texts **October/November 2016**

**2 hours 30 minutes**

No Additional Materials are required.

*6265903917*

**READ THESE INSTRUCTIONS FIRST**

An answer booklet is provided inside this question paper. You should follow the instructions on the front cover of the answer booklet. If you need additional answer paper ask the invigilator for a continuation booklet.

Answer **three** questions, each on a different text. You must choose **one** question from Section 1, **one** question from Section 2 and **one other**.
Write your answers in **Telugu**.
Dictionaries are **not** permitted.
You may **not** take set texts into the examination.

You should write between 500 and 600 words for each answer.
All questions in this paper carry equal marks.

**ముందుగా ఈ సూచనలను చదవండి**

ఈ ప్రశ్న పత్రంలోనే సమాధాన పుస్తకం కూడా ఉంది. ఆ సమాధాన పుస్తకపు ముఖపత్రం మీది సూచనలను మీరు తప్పక పాటించండి. తెలుగులో సూచనలు ఈ ప్రశ్న పత్రపు రెండవ పుటలో కూడా ఇవ్వబడ్డాయి. సమాధానాలకు అదనపు కాయితాలు కావలసివస్తే కొనసాగింపు పుస్తకం కొరకు ఇన్విజిలేటర్‌ని అడగండి.

వేర్వేరు పాఠ్యాంశాలకు చెందిన **మూడు** ప్రశ్నలకు సమాధానాలు రాయండి. వాటిలో **ఒక** ప్రశ్న మొదటి విభాగం లోది, **మరొక** ప్రశ్న రెండవ విభాగం లోది అయి ఉండాలి. **మూడవ** ప్రశ్న ఏ విభాగంలో దైనా కావచ్చు.
మీ సమాధానాలను **తెలుగులో** రాయండి.
పదకోశాలకు అనుమతి **లేదు**.
పాఠ్యగ్రంథాలను పరీక్ష గది లోకి తీసుకురా **కూడదు**.

మీరు రాసే ప్రతి సమాధానం 500 పదాలకు తగ్గకుండా, 600 పదాలకు మించకుండా ఉండాలి.
అన్ని ప్రశ్నలకు గుణాలు సమానం.

సమాధాన పత్రం నింపటం ఎట్లా అనేదాని గురించి తెలుగులో సూచనల కొరకు ఈ ప్రశ్న పత్రంలోని రెండవ పుట చూడండి.

This document consists of **6** printed pages, **2** blank pages and **1** Insert.


DC (ST) 120842/1
© UCLES 2016

CAMBRIDGE International Examinations

**[Turn over**

## సమాధాన పత్రపు సూచనలు

మీ సమాధాన పుస్తకపు ముఖపత్రం మీద ఉన్న గడులను పెద్దక్షరాలతో రాసి నింపండి.
ముదురు నీలం లేదా నలుపు రంగు సిరా కలాలనే వాడండి.  బార్ కోడ్ల మీద ఏమీ **రాయకండి.**
మీ సమాధానాలను సమాధాన పుస్తకంలో రాయండి.  కాయితానికి రెండు వైపులా రాయండి.  ఒకసమాధానానికీ మరొకసమాధానానికీ మధ్య రెండు లైన్లు ఖాళీగా వదలండి.
మీరు సమాధానం రాస్తున్న ప్రశ్న సంఖ్య పుటలోని మొదటి మార్జిన్‌లో రాయండి.




మీరు సమాధానం రాస్తున్న ప్రశ్నలో ఉప విభాగాలు ఉంటే – ఉదాహరణకు 1a – ఆ ఉప విభాగం సంఖ్యను రెండవ మార్జిన్‌లో రాయండి.
మీరు కొనసాగింపు పుస్తకాలు వాడితే వాటిని మీ సమాధాన పుస్తకం లోపల లోకూర్చు (ఇన్‌సర్ట్) చెయ్యండి.

**BLANK PAGE**

© UCLES 2016

**విభాగం 1**

**1 అరణ్య కాండము – మొల్లరామాయణము**

**(a)** గాని **(b)** గాని ఎంచుకొని సమాధానం రాయండి.

**(a)**

సీ. తనుబట్ట నొయ్యన వెనుకొను చనుదెంచు
నిలఁజేని తలపు వా దెలిసి, తెలిసి
చేరువ మెలగుచు బూరి మేయుచు డాసి
మెల్లన యంతంత మెలగి మెలగి
తన నీడ గనుగొని తానె దిగ్గన దాటి
భయమున బరువెత్తి పఱచి పఱచి
యెడరైన బోవక యెలయించి కనుగొన్న
దరువుల నొయ్యన నొరసి యొరసి
తే. చెవులు నిక్కించి చూచుచు జెలగి చెలగి
పోవ రాముండు దవ్వుగా బోయి పోయి
యెలమి మాయా మృగంబని యెరిగి మదిని
దీని జంపుదు గాకని తెగువ చేసి

**(i)** "యెలమి మాయా మృగంబని యెరిగి మదిని – దీని జంపుదు గాకని తెగువ చేసి" – మాయామృగమని తెలుసుకున్నది ఎవరు? ఆమృగము ఎందుకు వచ్చింది? పర్యవసానమేమి? వివరించండి.

**(ii)** పై పద్య సందర్భాన్ని తెలియచేయండి. [25]

**లేదా**

**(b)** **(i)** రాముని బలపరాక్రమములను గురించి లక్ష్మణుడు సీతకు ఎందుకు చెప్పవలసి వచ్చింది? తరువాత ఏం జరిగింది? విశదీకరించండి.

**(ii)** మొల్లను గురించి ఐదారు వాక్యాలను రాయండి. [25]

**2** పెద్దన – మనుచరిత్రము

**(a)** గాని **(b)** గాని ఎంచుకొని సమాధానం రాయండి.

**(a)**

సేనిక నిల్లు సేరుటకు సెద్ది యుపాయము? మీమహత్త్వముల్
మానిని! దివ్యముల్; మది దలంచిన సెందును మీకసాధ్యముల్
గానము గాన దల్లీ! ప్రజలన్ నను గూర్పుమటన్న లేత న
వ్వాననసీమ దోప ధవళాయత లోచన వానికిట్లనున్

ఇల్లు చేరే ఉపాయము చెప్పమని ప్రవరునికి అడగవలసిన అవసరం ఎందుకు కలిగింది? చివరికి ఏం జరిగింది – చర్చించండి? [25]

**లేదా**

**(b)** మీ పాఠ్యభాగమాధారంగా ప్రవరుని వ్యక్తిత్వాన్ని వివరించండి. [25]

**3** జగన్నాధ రథచక్రాలు – శ్రీ. శ్రీ.

**(a)** గాని **(b)** గాని ఎంచుకొని సమాధానం రాయండి.

**(a)**

హింసనచణ – ధ్వంస రచన
ధ్వంసన చణ – హింస రచన
విషవాయువు – మరఫిరంగి
టార్పీడో, టోర్నాడో
అది విలయం, – అదిసమరం
అటో ఇటో తెగిపోతుంది
సంరంభం – సంక్షోభం
సమ్మర్ధన – సంఘర్షణ
హాలాహలం పొగచూరింది
కోలాహలం చెలరేగింది
పతితులార – భ్రష్టులార
ఇదిపవనం – ఇది సమరం
ఈ యెగిరిన ఇనుప డేగ
ఈ పండిన మంట పంట
ద్రోహాలను తూలగొట్టి
దోషాలను తుడిచిపెట్టి
స్వాతంత్ర్యం – సమభావం
సౌభ్రాత్రం – సౌహార్దం

పునాదులై ఇళ్ళు లేచి
జనావళికి శుభం పూచి......
శాంతి, శాంతి, కాంతి, శాంతి
జగమంతా జయిస్తుంది
ఈ స్వప్నం నిజమవుతుంది
ఈ స్వర్గం ఋజువవుతుంది
పతితులార, – భ్రష్టులార
బాధా సర్పదష్టులార
దగాపడిన తమ్ములార
ఏడవకండేడవకండేడవకండి
వచ్చేశాయ్, విచ్చేశాయ్
జగన్నాధ, – జగన్నాధ
జగన్నాధ రథచక్రాల్ – జగన్నాధుని రథచక్రాల్
రథ చక్రాల్, – రథచక్రాల్
రథచక్రాల్, – రథచక్రాల్
రారండో, – రండో, – రండి
ఈ లోకం మీదేనండి – మీరాజ్యం మీరేలండి

ఈ లోకం మీదేనండి – మీరాజ్యం మీరేలండి – అన్నారు శ్రీ. శ్రీ. – అది ఎంత వరకు సాధ్యమయింది? సమీక్షించండి. [25]

**లేదా**

**(b)** జగన్నాధుని రథ చక్రాలు దేనికి ప్రతీకలు? ఈ గేయం ఆధారంగా శ్రీ. శ్రీ. సామ్యవాదం గురించి ఎలా కలగన్నాడో చర్చించండి. [25]

© UCLES 2016

## విభాగం 2

**4 గాలివాన – పాలగుమ్మి పద్మరాజు**

**(a)** గాని **(b)** గాని ఎంచుకొని సమాధానం రాయండి.

**(a)** రావుగారికి ముష్టిదానిపై మొదట ఏర్పడిన అభిప్రాయం, చివరకు వచ్చే సరికి పూర్తిగా మారిపోవటానికి గల కారణం ఏమైవుంటుంది – విశదీకరించండి. [25]

**లేదా**

**(b)** మూడో కలాసు పెట్టెల్లో పేదోళ్ళుంటారు. ఆళ్ళకే ఎక్కువ జాలి ఈ బాబులకంటే. నా కష్టమంతా ఆళ్ళకు అర్థమవుద్ది. డబ్బున్న బాబులంతా రాతి గుండెలని తెలుసుకోలేక పోయాన్రా దేవుడా! – అని ముష్టిది అనుకున్న మాటపై మీ అభిప్రాయాన్ని తెలియచేయండి. [25]

**5 స్వీట్ హోమ్-1 – రంగనాయకమ్మ**

**(a)** గాని **(b)** గాని ఎంచుకొని సమాధానం రాయండి.

**(a)** స్వీట్ హోమ్ అనే నవలకు ఆ పేరు ఎంత వరకు తగియున్నదో చర్చించండి. [25]

**లేదా**

**(b)** విమల బుచ్చిబాబును మొద్దబ్బాయి, బుద్ధావతారం అని పిలుస్తుంది? అలా పిలవటానికి కారణమేమై ఉంటుంది? అది ఎంతవరకు సమంజసము? సమీక్షించండి. [25]

**6 కాలాతీత వ్యక్తులు – డా. పి. శ్రీదేవి**

**(a)** గాని **(b)** గాని ఎంచుకొని సమాధానం రాయండి.

**(a)** ఇందిర, కళ్యాణి పాత్రల చిత్రణలో రచయిత్రి చూపిన వాస్తవికతను గూర్చి చర్చించండి. [25]

**లేదా**

**(b)** ఈ ప్రపంచంలో ఎవరి బాధ వాళ్ళే పడాలి. తల్లీ, తోడూ, భార్య, భర్త – ఎవరైనా అంతే. దేనికైనా ఒక లిమిట్ ఉంటుంది. అది దాటాక విరక్తి అనే పెద్ద మైదానంలో అన్ని అభిమానాలు ఇంకిపోతాయి. – అన్న ఇందిర వ్యక్తిత్వాన్ని చిత్రించండి. [25]

**BLANK PAGE**

Permission to reproduce items where third-party owned material protected by copyright is included has been sought and cleared where possible. Every reasonable effort has been made by the publisher (UCLES) to trace copyright holders, but if any items requiring clearance have unwittingly been included, the publisher will be pleased to make amends at the earliest possible opportunity.

To avoid the issue of disclosure of answer-related information to candidates, all copyright acknowledgements are reproduced online in the Cambridge International Examinations Copyright Acknowledgements Booklet. This is produced for each series of examinations and is freely available to download at www.cie.org.uk after the live examination series.

Cambridge International Examinations is part of the Cambridge Assessment Group. Cambridge Assessment is the brand name of University of Cambridge Local Examinations Syndicate (UCLES), which is itself a department of the University of Cambridge.